## ఎనిమిది మంది ఐఏఎస్ ల బదిలీ..

హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణలో ఎనిమిది మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టి.కె.శ్రీదేవిని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కాగా, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా రిజ్వీకి అదనపు బాధ్యతలను అప్పగించారు. విపత్తుల నిర్వహణ విభాగం సంయుక్త కార్యదర్శి హరీశ్‌కు రవాణా, ఆర్అండ్‌బీ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక.. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా ఉదయ్ కుమార్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. పురపాలనక శాఖ ఉపకార్యదర్శిగా ప్రియాంకను, హాకా ఎండీగా చంద్రశేఖర్ రెడ్డిని, మార్క్‌ఫెడ్ ఎండీగా శ్రీనివాస్ రెడ్డిని, రవాణా, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్‌ను బదిలీ చేశారు.

# రాహుల్ జీ.. హైదరాబాద్ రండి

హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

'రాహుల్ గాంధీ గారూ.. మీరు హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌కు మరోసారి వచ్చి.. యువతను కలిసి మీరు ఇచ్చిన హామీలను ఎలా నిలబెట్టుకుంటారో వారికి వివరించగలరా?' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ చేశారు. ఈ మేరకు శనివారం ట్విట్టర్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. నవంబర్ 27, 2023న రాహుల్ గాంధీ చేసిన ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు.ఏడాదిలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామనే మీ హామీలను తెలంగాణ యువత నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ఆ ట్వీట్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు ఎనిమిది నెలల తర్వాత కూడా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. పైగా నిన్న ఉద్యోగాలే లేని క్యాలెండర్‌ను విడుదల చేశారని, దీంతో యువత ఆందోళన చెందుతోందని పేర్కొన్నారు. అందుకే మీరు మరోసారి అశోక్ నగర్‌కు వచ్చి.. మీరు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎలా నెరవేరుస్తారో చెప్పాలన్నారు. కాగా, దీనికి రాహుల్ గాంధీ ఎన్నికలకు ముందు చేసిన ట్వీట్‌ను కూడా జత చేశారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, యూపీఎస్సీలా టీపీఎస్సీని ప్రక్షాళన చేస్తామని, యువవికాసం కింద 5 లక్షల సహకారం అందిస్తామని రాహుల్ గాంధీ ఆనాడు చేసిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు.

## రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు...
# నియంతృత్వ పాలన

హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదని, నియంతృత్వ పాలన అని... ఇంత అధ్వానంగా సభ ఎప్పుడూ జరగలేదని మజ్లిస్ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కూడా అన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నాడు ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... శాసనసభలో తమ పార్టీ గొంతు నొక్కారన్నారు. జీరో అవర్ మొత్తం ఎత్తేశారని... ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు.సభలో చర్చలకు అవకాశం ఇవ్వడం లేదని, ప్రజాసమస్యలపై మాట్లాడుదామంటే మైక్ కట్ చేస్తున్నారని ఆరోపించారు. దీనిని ప్రశ్నిస్తే మార్షల్స్‌తో బయటకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ను, బీఆర్ఎస్‌ను తిట్టేందుకే అసెంబ్లీని వినియోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న మజ్లిస్ పార్టీ కూడా అధికార పార్టీ తీరును తప్పుబట్టిందన్నారు. రేవంత్ రెడ్డి సభానాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుదోవ పట్టించారన్నారు. కేసీఆర్‌ను తిట్టడం... గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడించిందన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కళ్లున్న కబోధి అన్నారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. అధికారంలోకి వచ్చి 8 నెలలైనా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదన్నారు.అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం దారుణమన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం అబద్ధాలు చెప్పారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం చెప్పారని... కానీ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేశారు? అని ప్రశ్నించారు. అబద్ధాల్లో రేవంత్ రెడ్డిని గిన్నిస్ రికార్డ్‌లోకి ఎక్కించాలని ఎద్దేవా చేశారు.

# ఆగిన నృత్యం

### ప్రముఖ భరత నాట్యం, కూచిపూడి కళాకారిణి యామిని కృష్ణమూర్తి కన్నుమూత

### ప్రపంచవ్యాప్తంగా కీర్తిగడించిన నృత్యకారిణి

### టిటిడి ఆస్థాన నర్తకిగా సేవలు.. ప్రముఖుల సంతాపం

న్యూఢిల్లీ:/హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):



ప్రముఖ భరత నాట్య కళాకారిణి యామిని కృష్ణమూర్తి శనివారం మృతి చెందారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్న ఆమె శనివారం సాయంత్రం ఢిల్లీలో కన్నుమూశారు. భరత నాట్యం, కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలలో నిష్ణాతురాలైన ఆమె 1968లో పద్మశ్రీ, 1977లో సంగీత నాటక అకాడమీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ అవార్డులు అందుకుని జాతీయ స్థాయిలోనే కాక, ప్రపంచ దేశాల్లోనూ కీర్తి గడించారు.ఆంధ్ర ప్రదేశ్ లోని చిత్తూరు జిల్లా మదనపల్లెలో 1940 డిసెంబర్ 20న నిండుపున్నమినాడు జన్మించారు. తమిళనాడులోని చిదంబరంలో పెరిగారు. చిదంబరం నటరాజ దేవాలయానికి దగ్గరలోనే వీరి ఇల్లు ఉండేది. ఆ దేవాలయ కుడ్యాలపై ఉన్న శిల్పాల భంగిమలు ఆమెపై చెరగని ముద్రవేశాయి. రోజూ ఆ శిల్పాలను చూసి వచ్చి ఇంటివద్దనే భంగిమలు ప్రదర్శించేవారు. యామిని అసలు పేరు పూర్ణతిలక. తండ్రి యామిని కృష్ణమూర్తి. తండ్రి ప్రోత్సాహం తోనే ఏడవ ఏటనే నాట్యంలో శిక్షణ ప్రారంభించారు.పదేళ్లు వచ్చేసరికి నా ట్యంలో ఆమె నైపుణ్యం సాధించారు. తండ్రి ఆమెను మొదట చెన్నైలోని రుక్మిణీ అరండేళ్ కళాక్షేత్రంలో నాట్యశిక్షణ ఇప్పించారు. ప్రాథమిక నైపుణ్యాల ను నేర్చుకున్న తరువాత ప్రసిద్ధ ఎల్లప్ప పిళ్లై, తంజావూరు కిట్టప్ప పిళ్లై వద్ద నృత్యంలో మరింత శిక్షణ పొందడానికి కాంచీపురం వెళ్లారు. కూచిపూడి నాట్యం కూడా నేర్చుకున్నారు. తరువాత ప్రముఖ ఒడిస్సీ నాట్యాచార్యులు కే లూచరణ్ మహాపాత్ర దగ్గర ఒడిస్సీ నృత్యంలో శిక్షణ పొందారు. 1990లో ఢిల్లీలో యామిని స్కూల్ ఆఫ్ డాన్స్ అనే పేరుతో స్వయంగా డాన్స్ స్టూడియో నెలకొల్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన నర్తకిగా కొన్నాళ్లు వ్యవ హరించారు. కూచిపూడికి ప్రతీకగా ప్రతిష్ఠను సాధించారు.

# మూడు నెలల్లోపే భూముల క్రమబద్ధీకరణ

హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.భూపాలపల్లి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఆ జిల్లా కలెక్టర్ ఆఫీసు నుండి ఎల్.ఆర్.ఎస్. పై శనివారం నాడు జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆగస్టు 31 నుండి అక్టోబర్ 31, 2020 వరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ను సీకరించింది ఆమోదించింది. ఈ సమయంలో 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు.

%మొత్తం 25.70 లక్షల దరఖాస్తుల్లో హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో పరిధిలో 13.69 లక్షలు మరియు గ్రామ పంచాయతీల్లో 6 లక్షలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటి పరిధిలో 1.35 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుదారులు సమస్య పరిష్కారం కొరకు నాలుగు సంవత్సరముల నుండి ఎదురుచూస్తున్నారు. ఈ దరఖాస్తులను అత్యంత ప్రాదాన్యతాక్రమములో పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు.ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్ పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలి. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్ లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్కు) వెంటనే ఏర్పాటు చేసుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు.ఎల్అర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయుల సిబ్బంది , అధికారులకు శిక్షణ తక్షణమే చేపట్టాలని కోరారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమ్యేన కార్యాచరణను చేపట్టాలని, జిల్లా కలెక్టర్ లు ఈ ప్రక్రియ ను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాలల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లేఅఔట్ ల క్రమబద్ధీకరణ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించబడిన లేఅవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. ఆమోదించబడిన లేఅవుట్ యజమానులకు ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి సహాయపడుతుందన్నారు.

# పెట్టుబడులకు పయనం

హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించడం కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు బయల్దేరారు. ఉదయం శంషాబాద్ నుంచి ఆయన అమెరికా వెళ్లారు.ఆయన వెంట మంత్రి డి.శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి కూడా ఉన్నారు. న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కోతో పాటు దక్షిణ కొరియా సియోల్ నగరంలోనూ రేవంత్ బృందం పర్యటించనుంది.



%తన పర్యటనలో భాగంగా.. తొలుత ఈనెల 4న న్యూజెర్సీలో జరిగే ప్రవాస తెలంగాణీయులతో జరిగే సమావేశంలో ఈ బృందం పాల్గొంటుంది. 5, 6 తేదీల్లో న్యూయార్క్‌లో వ్యాపార, వాణిజ్య సంస్థల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చిస్తారు.

6న పెప్సికో, హెచ్‌సీఏ కంప్యూటర్స్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వాషింగ్టన్ డీసీకి చేరుకుని అక్కడ ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. 7న డల్లాస్‌లో వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అదే రోజు అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు.

8న శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈఓ, ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులతో భేటీ అయి చర్చించనున్నారు.

9న గూగుల్, అమెజాన్ తదితర సంస్థల ప్రతినిధులతో సమావేశం అవుతారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో సాయంత్రం జరిగే ప్రవాస తెలంగాణీయుల భేటీలో పాల్గొంటారు.

అటు నుంచే సియోల్‌కు..10న శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి బయల్దేరి 11న దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు చేరుకుంటారు. 12, 13 తేదీల్లో ఎల్‌జీ, శామ్‌సంగ్‌తో పాటు .. ఇతర వ్యాపార సంస్థల ప్రతినిధులతో భేటీ అయి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. 13న రాత్రి 11.50 గంటలకు సియోల్ నుంచి బయల్దేరి 14న ఉదయం 10.50 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటారు.

## 'దళితబంధు' విక్రేతలపై కేసులు: భట్టి



చింతకాని, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

దళితబంధు యూనిట్ల క్రయవిక్రయదారులపై కేసులు నమోదు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లా చింతకానిలో శనివారం దళితబంధు పథకంపై గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల ఆర్థికాభివృద్ధి కోసం చేపట్టిన దళితబంధు పథకం లక్ష్యం నెరవేరాలన్నారు.

లబ్ధిదారులు తమ యూనిట్‌ను విక్రయిస్తే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించి పూర్తి వివరాలు సేకరించాలని, లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులపై నివేదిక రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో ఖమ్మం కలెక్టర్ ఎండీ ముజమ్మిల్‌ఖాన్, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అమెరికా వెళ్లొచ్చేలోగా బీఆర్ఎస్ ఆఫీసు కూల్చేయండి

### నల్లగొండ మునిసిపల్ అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశం



నల్లగొండ, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

'నేను అమెరికా వెళ్లి ఈనెల 11న తిరిగొస్తా..ఈలోగా అనుమతులు లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి' అని రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. శనివారం నల్లగొండ మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా కేంద్రంలో అనుమతులు లేకున్నా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తుంటే మునిసిపల్ అధికారులు ఎందుకు అడ్డుకోలేదని నిలదీశారు.ఆ భవనాన్ని కూల్చేయాలని గతంలోనే ఆదేశించానని, అయినా ఎందుకు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా వెళ్లి ఈ నెల 11న తిరిగి వస్తానని, అప్పటిలోగా కూల్చకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2019లో అత్యంత విలువైన స్థలాన్ని చదరపు గజం రూ.100 చొప్పున నామమాత్రపు ధరకు ఎకరా భూమిని ఆ పార్టీ కార్యాలయానికి కేటాయించారు. అయితే ఈ స్థలం విలువ రూ.50 కోట్ల పైనే ఉంటుందని, ఇంత విలువైన సర్కారు భూములు పార్టీ కార్యాలయానికి ఎలా కేటాయిస్తారని మంత్రి గతంలోనే ప్రశ్నించారు

# లిక్కర్ విక్రయాలు పెంచడమే టార్గెట్



- వైన్స్ షాపుల యాజమానులకు ఆదేశాలు
- హోల్ సేల్ షాప్ ల నుంచి గ్రామాలకు తరలింపు
- విక్రయాల విషయంలో అడ్డూ అదుపు లేదు
- గుడుంబా నిర్మూలనకై పనిచేస్తున్న ఎక్సైజ్
- గుడుంబా సేవిస్తే ప్రాణాలు పోతాయని ప్రచారం
- అప్పుడే తయారైన లిక్కర్ సేవిస్తే ప్రాణాలు పోవా..?
- ఎక్సైజ్ అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజా సంఘాలు
- బెల్ట్ షాపులపై రైడ్ చేయాలంటూ ఆదేశాలు లేవు
- వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప



**వరంగల్, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా పరిధిలో లిక్కర్ విగ్రహాలు రోజురోజుకు తారస్థాయికి చేరుతున్నాయి. అమాయకపు ప్రజలకు మద్యం విక్రయాలు చేసి, మద్యం ప్రియుల కుటుంబాలను దోచుకోవడమే ధ్యేయంగా ఎక్సైజ్ శాఖ పని చేస్తుంది. అందుకు నిదర్శనంగా వర్ధన్నపేట ఎక్సైజ్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు నిరంతరం కుటుంబ స్థావరాలపై దాడులు నిర్వహిస్తూనే ఉన్నారు. గుడుంబా నిర్మూలించడానికి పని చేస్తున్న ఎక్సైజ్ అధికారులకు ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లిక్కర్ విక్రయాలు చేస్తుంటే బెల్టు షాపులపై దాడులు చేసే ప్రయత్నం ఏమాత్రం చేసింది లేదు. ఎందుకంటే కేవలం లిక్కర్ విక్రయాలను పెంచడమే ధ్యేయంగా ఎక్సైజ్ శాఖ పనిచేస్తుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది అదనగా తీసుకున్న గ్రామీణ ప్రాంతాల్లోని బెల్ట్ షాపుల నిర్వాహకులు అడ్డూ అదుపూ లేకుండా లిక్కర్ విగ్రహాలను మరింత వేగం పెంచేశారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సేవించే అలవాటు ఉన్న వ్యక్తులతో పాటు యువకులు సైతం సమయం సందర్భం లేకుండా మద్యం సేవిస్తూనే ఉన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కుటుంబాన్ని పోషించుకోవడం కోసం ఇదంతా కష్టపడి సంపాదించిన కూలీ డబ్బులను పూర్తిగా వైన్స్ షాపులు బెల్ట్ షాపుల వద్ద ఖర్చుపెట్టి వట్టి చేతులతో ఇళ్ళకి చేరుతున్నారు. ఈ ప్రయత్నంలో ఆర్థిక సమస్యలు తలెత్తి కుటుంబ కలహాలు మొదలౌతాయి. అక్కడ మొదలైన ఆర్థిక పరిస్థితి చివరికి మనస్థాపానికి లోన అయ్యే స్థాయికి తీసుకు వస్తోంది. అనేకమంది గ్రామీణ ప్రాంతాల్లో వయస్సుతో ప్రమేయం లేకుండా మృత్యువాత పడ్డారు. మరి కొంతమంది అనారోగ్యం పాలే ఆస్పత్రులను ఆశ్రయించి చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం మనుషుల ప్రాణాల కంటే లిక్కర్ విక్రయాలను పెంచడమే లక్ష్యంగా సంబంధిత శాఖ పని చేయడం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను బాధిస్తోంది. మండల వ్యాప్తంగా దాదాపు 39 గ్రామాలు ఉండగా అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ సాగుతోంది. పూర్తిగా రెండు షాపులు హోల్ సేల్ చేసి నిబంధనలకు విరుద్ధంగా లిక్కర్ విక్రయాలు చేస్తుంటే దాడులు నిర్వహించకపోయిన పర్వాలేదు, ఒక వైన్స్ షాపులోనే మద్యం విక్రయించేలా, బెల్ట్ షాపులకు బెల్ట్ షాపులకు లిక్కర్ విక్రయించకుండా చర్యలు చేపట్టి, గ్రామీణ ప్రాంతాలను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాయపర్తి మండలంలో విచ్చలవిడిగా విక్రయాలు

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మూడు వైన్స్ షాపులు అధికారికంగా వెలువడ్డాయి. అందులో రెండు షాపులు పూర్తిగా హోల్ సేల్ షాపులు గా మార్చుకున్నారు. ఒక్క షాపులో మాత్రమే రీ సెల్ జరుగుతోంది.

## లిక్కర్ సేవిస్తే ప్రాణాలకు గ్యారెంటీ ఉంటుందా..?

పగబట్టినట్టు గ్రామీణ ప్రాంతాల్లో నమ్మదగిన సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించి ధ్వంసం చేస్తున్నారు. నిర్వాహకులపై కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. మద్యం సేవించే అలవాటు ఉన్నవారికి ఆర్థిక స్తోమత సరిపోక గుడుంబా సేవించి సేదతీరే వారు. అలాంటివారు ప్రస్తుతం లిక్కర్ సేవించి ఉన్న డబ్బులు కాస్త వైన్స్ షాపులు, బెల్ట్ షాపుల్లోనే ఖర్చు పెడుతున్నప్పుడు అతని కుటుంబ పోషణ సంగతేంటన్న విషయంపై ఒక్కరు ఆలోచించడం లేదని పలువురు వాపోతున్నారు.
లిక్కర్ బాటిల్ పై దాదాపు నెల రోజుల గడువు పూర్తికాకముందే వైన్స్ షాపులు, బెల్ట్ షాపుల వద్ద అమ్మకానికి పెడుతున్నారు. గుడుంబా సేవిస్తే ప్రాణాలు కోల్పోతారంటూ ఎక్సైజ్ అధికారులు గ్రామీణ ప్రాంతాలు, తండాలలో ప్రచారం చేస్తున్నారు. అలాంటప్పుడు గుడుంబా సేవిస్తే ప్రాణాలు పోతున్నాయి సరే.. లిక్కర్ సేవిస్తే ప్రాణాలు పోకుండా ఉంటాయని ఎక్సైజ్ అధికారులు గ్యారెంటీ ఇస్తారా..? అన్న విషయమే ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

### ఎన్నిసార్లు వివరణ కోరినా ఎక్సైజ్ అధికారి ఒకే సమాధానం

వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారి సీఐ స్వరూప ఎన్నిసార్లు వివరణ కోరిన ఒకే సమాధానం చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలు తండాలలో 100 శాతం గుడుంబా నివారించాలని ఖచ్చితమైన ప్రభుత్వ ఆదేశాలు ఉన్నట్లు వారు తెలుపుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో బెల్ట్ షాపుల నిర్వహణను నిర్మూలిస్తామని చెప్పారు. ఇప్పటివరకు అలాంటి ఆదేశాలు జారీ చేసిన వస్తావన లేదని అంటున్నారు. అలాంటప్పుడు బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగించాలంటే అధికారికమైన ఆదేశాలు ఏమైనా వచ్చాయా అన్న విషయం తెలియాల్సి ఉంది.

# ఎత్తిపోతల పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

**- ఎటుకూరి రెఫెల్ ఫాదర్ ని అభినందించిన దొంతి...**



చెన్నారావుపేట, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త): నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం తిమ్మారాయినిపహాడ్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఏటుకూరి రాయన్న శాంతమ్మల జ్ఞాపకార్థం 25 లక్షల రూపాయలతో పాఖాల వాగు నుండి మాసూరు గుట్టల వరకు రెండు కిలోమీటర్ల పొడువు నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫాథర్ ఎటుకురి రెఫెల్ ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు. ఫాదర్ ఎటుకురి రెఫెల్ గతంలో 50 దళిత కుటుంబాలకు ఇళ్ళు, ఎకరం భూమి ఇవ్వడం ఇచ్చిన ఘనత వారికే దక్కుతుంది. ఎస్సీలలో వెనకబడ్డ కుటుంబీకులకు సొంతగా చాలామందికి సహాయ, సహకారాల్ని అందించిన సందర్భాలు ఉన్నాయి. వెనుకబడిన తరగతుల వారిని గుర్తించి సహాయ సహకారాలు అందించడంతో పాటు సొంత ఊరికి సహాయం చేయాలని ఆయన ఆకాంక్ష సరైనదిగా గ్రామస్తులు వారికి అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తక్కల పెల్లి రవీందర్ రావు, మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ ఎంపిపి వీరారెడ్డి,మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ,మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్ మాజీ సర్పంచులు తూటి పావని రమేష్, , గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎటుకురి జయరాజ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బాలజోజి, కేంచ కుమారస్వామి బొంత శ్రీను, కుండే కుమారస్వామి,భూక్య సురేష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్, పులిశెరు రాజేందర్, బాలు నాయక్,బానోత్ రమేష్ నాయక్, కయాజ్, దేవదాన్, జోర్నెస్ నిజామ్ అంతయ్య లూర్డ్ మయ్య మంద రాజు,బాలస్వామి మంద విజయ్, మంద నరేష్, రాములు,బాల స్వామి చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్, యువజన నాయకులు నానీ ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు..

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**- తల్లి పాలే పిల్లలకు శ్రేష్ఠమైనవి - ఐసీడీస్ సూపర్వైజర్ రాధ**



చెన్నారావుపేట, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త): లింగాపురం గ్రామం అంగన్వాడీ సెంటర్లలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీడీస్ సూపర్వైజర్ రాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాలే పిల్లలకు శ్రేష్ఠమైనవి అన్నారు. తల్లి పాలు తీసుకోవడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి ఆరు నెలలు తప్పకుండా తల్లి పాలు ఇవ్వాలని చెప్పారు. ఆ పాలలో బిడ్డకు సరిపడే పోషకాలు, వ్యాధి నిరోధకాలు పుష్కళంగా ఉండి, శిశువు పొట్టను శుభ్రంగా ఉంచుతాయనీతెలిపారు. భవిష్యత్ లో దిర్ఘకాళిక వ్యాధులు రాకుండా సహాయపడుతయని అన్నారు. పిల్లలకు పాలు ఇవ్వడం ద్వారా తల్లులకు రొమ్ము కాన్సర్ రాకుండా ఉండే అవకాశం ఉందని తెలిపారు. మానసిక ప్రశాంతత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సువార్త, ఎంపీపీస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ భాస్కర్, హై స్కూల్ టీచర్స్ జయశ్రీ, పద్మ, ఏఎన్ఏం శ్వేత, అంగన్వాడీ టీచర్స్ ఊర్మిళ, హేమలత, ఆశా వర్కర్స్ సంధ్య, అరుణ, ఆయాలు తేజ, శారద, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు సేవించి రైతు మృతి

**రాయపర్తి, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):** పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గణేష్ కుంట తండాలో చోటు చేసుకుంది. శనివారం బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గణేష్ కుంట తండాకు చెందిన మునావత్ వెంకన్న (33)సం: అనే రైతు అప్పుల బాధ భరించలేక పురుగుల మందు సేవించి, ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతున్నారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని తండ్రి సుక్యా పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**-ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి**



రాయపర్తి, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త): గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లి, రాయపర్తి, గట్టికల్, సన్నూరు గ్రామాలలో సుమారు కోటి 30 లక్షల రూపాయల విలువ గల ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్లు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణామాచార్యులు, గ్రామ అధ్యక్షులు రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్, సన్నూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు తండాల యాకయ్య, కాట్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రాపాక సోమన్న, గట్టికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు సంతోష్, మండల నాయకులు సరికొండ కృష్ణారెడ్డి, మచ్చ నీలయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్ర బోయిన వెంకటేశ్వర్లు, ఎస్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి, గారే బిక్షపతి, ఎండి మహిమూద్, చందు లింగయ్య, ఉబ్బనీ నవీన్, జిల్లా మహిళా నాయకురాలు కాంచనపల్లి వనజారాణి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**- ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన చిర్ర రేణుక శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి ప్రతినిధులచేత అందజేశారు. వారి వెంట లేతకుల రంగారెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, చిర్ర శ్రీధర్, గబ్బెట బాబు, ఎన్ఎస్యుపిఎస్సి లీడర్ సుధాకర్, సాంబేలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కౌమార దశ బాలికల సమగ్ర అభివృద్ధికి స్నేహ కార్యక్రమం

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

వరంగల్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

కౌమార దశ బాలికల సమగ్ర అభివృద్ధికి స్నేహ (సేఫ్టీ న్యూట్రిషన్ ఎన్వవర్మెంట్ హెల్త్ ఆఫ్ అడోలోసేన్స్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనిసెఫ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా వరంగల్ జిల్లాను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా కౌమారదశలో ఉన్న బాలికల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి దోహదం చేయడానికి కలెక్టర్ ఛైర్మేన్ గా డిఆర్డిఓ కన్వీనర్ గా 15 డిపార్ట్మెంట్ లకు చెందిన ఉన్నతాధికారులతో కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కౌమార దశలో గల బాలికలు పాఠశాల స్థాయిలో (11-14






సం.)తో పాటు జూనియర్ కళాశాల స్థాయిలో (15-18 సం) ఉన్నత చదువుల్లో రాణించేలా ప్రోత్సహించడం కోసం జిల్లా స్థాయి, మండల స్థాయిల్లో అధికారులకు శిక్షణ అందజేసి, గ్రామ స్థాయిలో అట్టి సమ వయస్కుల వారితో బృందాలు ఏర్పాటు చేసి, సమావేశాలు నిర్వహించి, వారు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారాలు సూచించడం, బాల్య వివాహాలు నిరోధించడం, రక్తహీనత, పోషకాహార లోపం వంటి ఆరోగ్య సమస్యలను పరిష్కరించండం, డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కలిగించడం, నాణ్యమైన విద్య, వృత్తి శిక్షణ అందించేలా చూడడం, ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించడం, కౌమారదశలో వారికి గల చట్టపరమైన హక్కులు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడం, జీవిత నైపుణ్యాలను పెంపొందించుకునేలా ఆర్థిక అక్షరాస్యత, కమ్యూనికేషన్, నాయకత్వంతో సహా అవసరమైన జీవిత నైపుణ్యాలను అందించి, సన్నద్ధం చేయడం వంటి కార్యక్రమాలను జిల్లా స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం యునిసెఫ్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేపట్టవలసిన కార్యక్రమాలపై కూలంకషంగా వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్య, యూనిసేఫ్ చీఫ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ, అదనపు డిఆర్డిఓ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్లకు ఫేక్ మెసేజ్..

## ఎస్బీఐ ఖాతాదారులకు కేంద్రం హెచ్చరిక!

హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఖాతాదారులకు అలర్ట్! మీ ఎస్బీఐ ఖాతాకు రివార్డ్స్ పాయింట్స్ ఉన్నాయని, వాటిని క్లైమ్ చేసుకునేందుకు ఎస్బీఐ రివార్డ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఓ ఫేక్ మెసేజ్ తాజాగా సర్క్యులేట్ అవుతోంది. దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ నకిలీ ఎస్ఎంఎస్‌లకు ఎట్టిపరిస్థితుల్లోనూ స్పందించవద్దని ఎస్బీఐ ఖాతాదారులకు సూచించింది. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దని వెల్లడించింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) హ్యాండిల్ లో ఈ హెచ్చరికను షేర్ చేసింది. అయితే, ఎస్‌బీఐ బ్యాకింగ్‌కు సంబంధించి ఫేక్ మెసేజ్‌లు సర్క్యులేట్ కావడం ఇదే మొదటిసారి కాదు.




### ఫేక్ మెసేజ్‌లో ఏముందంటే..

"ప్రియమైన కస్టమర్, మీ ఎస్బీఐ నెట్‌బ్యాంకింగ్ రివార్డ్ పాయింట్‌ల (రూ. 9980.00) గడువు నేటితో ముగుస్తుంది! ఇప్పుడు ఎస్బీఐ రివార్డ్ యాప్ ఇన్‌స్టాల్ ద్వారా రీడీమ్ చేసుకోండి. నేరుగా మీ ఖాతాలో నగదు డిపాజిట్ అవుతుంది" అనేది ఫేక్ మెసేజ్ సారాంశం. ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది.

# ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై ఆగస్టు 23 వరకు అభిప్రాయాల సమర్పణ

**- సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**

వరంగల్ బ్యూరో, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త): భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వరంగల్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, పెద్దపల్లి, ఆసిఫాబాద్, నారాయణపేట, ములుగు, ఆదిలాబాద్ , జనగామ నిర్మల్ ,నిజామాబాద్ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత, సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు.



సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించి, ప్రజలకు అందుబాటులో పెట్టిందని తెలిపారు. నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రొత్త ఆర్వోఆర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని తెలిపారు. గత చట్టం కింద నిలిచిపోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని వివరించారు. సిసిఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటులో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు, సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.inద్వారా లేదా ror-rev@telangana.gov.in మెయిల్ ద్వారా ఆగస్టు 23 వరకు తెలియజేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు, సలహాల మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ పేర్కొన్నారు. నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను తెలియజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ కృష్ణవేణి, కాలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, చంద్రశేఖర్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లెఫ్టినెంట్ హొదాలో 'వాయనాడ్' సహాయక చర్యల్లో పాల్గొన్న మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్







హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):


కేరళలోని వాయనాడ్ లో సంభవించిన ప్రకృతి విపత్తు అన్ని వర్గాల వారిని కదిలించింది. వాయనాడ్ లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 300 మందికి పైగా మృత్యువాతపడ్డారు. ఇప్పటికీ అక్కడ సహాయకచర్యలు కొనసాగుతున్నాయి.

కాగా, ప్రాదేశిక సైన్యం (టెరిటోరియల్ ఆర్మీ)లో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హొదాలో ఉన్న మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు.

వాయనాడ్ లోని టెరిటోరియల్ ఆర్మీ క్యాంపును సందర్శించిన మోహన్ లాల్... సహాయకచర్యలు చేపడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సైనిక దుస్తుల్లో ఉన్న ఆయన తనవంతుగా సేవలు అందించారు. మోహన్ లాల్ ఇప్పటికే వాయనాడ్ బాధితుల పునరావాసం కోసం విశ్వశాంతి ఫౌండేషన్ కు రూ.3 కోట్ల భారీ విరాళం అందించారు.

# త్రుటిలో మూడో పతకం చేజార్చుకున్న మనుభాకర్



హైదరాబాద్ ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త):

ప్యారిస్ ఒలింపిక్స్‌లో మనుబాకర్ త్రుటిలో మూడో పతకాన్ని చేజార్చుకుంది. 25 మీటర్ల పిస్టోల్ విభాగంలో ఆమె నాలుగో స్థానంలో నిలిచింది. ప్యారిస్ ఒలింపిక్స్‌లో ఆమె మహిళల విభాగంలో ఒక కాంస్యాన్ని, మిక్స్ విభాగంలో మరో కాంస్యాన్ని గెలుచుకుంది. రెండు పతకాలతో ఆమె భారత్ తిరిగిరానుంది. ఫైనల్‌లో స్టేజ్ వన్‌ను మనుభాకర్ కాస్త నెమ్మదిగా ప్రారంభించింది. ఇక్కడ సిరీస్ 1లో కేవలం 2 షాట్లను మాత్రమే కొట్టింది. ఆ తర్వాత మాత్రం మెరుగైన ప్రదర్శన చేసింది. సిరీస్ 2లో నాలుగు, సిరీస్ 3లో నాలుగు షాట్లు కొట్టి పైకి ఎగబాకింది. సిరస్ 6 వరకు అత్యుత్తమంగా షూట్ చేసిన మనుభాకర్ ఏకంగా రెండో స్థానానికి చేరుకుంది.ప్రత్యర్థి షూటర్లు కూడా మంచి ప్రదర్శన కనబరచడంతో పోటీని ఎదుర్కొంది. ఎలిమినేషన్ చివరి సిరీస్ 8లో కేవలం రెండు షాట్లను మాత్రమే కొట్టడంతో మనుభాకర్ రేసులో వెనుకబడిపోయింది. హంగేరీ అథ్లెట్ కామెలీ 3 షాట్లతో మూడో స్థానానికి చేరుకుంది. దీంతో మనుభాకర్ నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.ఫైనల్‌లో తాను భయాందోళనలకు గురయ్యానని మనుభాకర్ వెల్లడించింది. పతకం కోసం తన వంతు ప్రయత్నం చేశానని పేర్కొంది. అయితే పరిస్థితులు తనకు అనుకూలంగా కనిపించలేదన్నారు. ఒలింపిక్స్ నేపథ్యంలో సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నట్లు పేర్కొంది. తాను రెండు పతకాలు గెలవడానికి ఇది దోహదపడిందని పేర్కొంది. అయితే ఈ రోజు తనకు దురదృష్టకరమైన రోజు అని వాపోయింది.


# వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలించిన డిసిహెచ్ఎస్ డాక్టర్



వర్ధన్నపేట, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం డిసిహెచ్ఎస్ డాక్టర్ గోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారి వెంట వర్ధన్నపేట ఆసుపత్రి నుండి ఇటీవల బదిలీపై వెళ్లిన నర్సంపేట సుపరింటెండెంట్ డాక్టర్ నరసింహస్వామి ఉన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డుల వారీగా పర్యటించి నిర్వహణ విధి విధానాలను పరిశీలించారు. ఆసుపత్రిని ఆశ్రయించిన పేషంట్లతో మాట్లాడి, ఆసుపత్రి వ్యవహారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పేషంట్లకు అందించాల్సిన వైద్య సేవల పట్ల మందలించారు. ఆస్పత్రిలోని వార్డుల వారీగా పరిశీలించారు. అనంతరం నూతనంగా నిర్మించబడిన భవన నిర్మాణాన్ని సందర్శించారు. సందర్భంగా నూతనంగా నిర్మించిన భవనాన్ని ఉపయోగించుకున్న విధంగా చర్యలు చేపట్టాలని నూతనంగా

సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తిని ఆదేశించి, సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎస్ ఆర్ఎంవో డాక్టర్ విజయ్, సిఏఎస్ ఆర్ఎంవో గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వెంట డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎస్సైని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీస్ కమిషనర్



Government of Telangana
Police Department

C.No.397/A1/2024
C.O.No.1859/2024

Office of the Commissioner of Police,
Warangal, dt: 03-08-2024.

**ORDER**

Sub : Warangal Police Commissionerate - Transfer and posting of Sri Bogam Praveen, Sub-Inpector of Police, Athmakur PS to SHO, Parwathagiri PS - Orders -Issued- Reg.

Ref : PEB C.No.16/A1-PEB/2024, dt.03-08-2024 of Commissioner of Police, Warangal

*****

In pursuance of the orders issued vide reference cited above, Sri Bogam Praveen, Sub-Inspector of Police, Athmakur PS is transferred and posted as SHO,Parwathagiri PS with immediate effect on administrative grounds in the existing vacancy.

The SHO, Athmakur PS is instructed to relieve the above Sub-Inspector immediately, with instructions to report before CI of Police, Parwathagiri Circle and intimate the date of relief to this office.

The CI of Police, Parwathagiri Circle is directed to intimate the date joining report of above Sub-Inspector to this office.

Commissioner of Police,
Warangal.

To,
Sri Bogam Praveen, Sub-Inpector of Police, Athmakur PS.
Through: The SHO, Athmakur PS.
Copy to the SHO, Athmakur PS and CI of Police, Parwathagiri Circle.
Copy to the ACsP Mamnoor and Parkal
Copy to DCP East Zone of Warangal Commissionerate.
Copy to the Addl. DCP (Admn), Warangal Commissionerate.
Copy W/Cs forwarded to the DIG, Zone-IV, Bhadradri.
Copy to all section Supdts., and Assts., of CPO, Warangal, C.O book and (2) spare copies

Scanned with OKEN Scanner

పర్వతగిరి, ఆగస్టు 3,(జర్నలిస్ట్ వార్త: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎస్ఐ గూగులోతు వెంకన్న ఇటీవల ఏసీబీ దాడుల్లో 40 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ప్రజా సేవలకు ఆలస్యం కాకూడదని, వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం నూతన ఎస్సై బాధ్యతలు చేపట్టేలా ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండలం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న బోగం ప్రవీణ్ ను పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఎస్సైగా నియమిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు బాధ్యతలు నిర్వర్తిస్తూ చట్టాన్ని చేతిలోకి తీసుకోవాలనుకున్నా, తనదైన శైలిలో వ్యవహరించి, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వచ్చిన బాధితుల పట్ల డబ్బులు వసూలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది వరంగల్ పోలీస్ కమిషనర్ మరోసారి నిరూపించుకున్నారు

# ఎన్టీఆర్ సినిమాలో భాగమవుతున్న రాజమౌళి కొడుకు!



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "దేవర". కొరటాల శివ దర్శకత్వంలో రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ మెటీరియల్ అంచనాలను రెట్టింపు చేసింది. ఈ నేపథ్యంలోనే దేవర పార్ట్-1 కు మంచి ప్రీ-రిలీజ్ బిజినెస్ జరిగింది. సెప్టెంబర్ నెలాఖరున రాబోతున్న ఈ మూవీ థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించిన వివరాలు ఒక్కటొక్కటిగా బయటకి వస్తున్నాయి.

'దేవర 1' సినిమా డిస్ట్రిబ్యూషన్ లో స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి తనయుడు కార్తికేయ భాగం అవుతున్నారు. ఈ మూవీ కర్ణాటక థియేట్రికల్ పంపిణీ హక్కులను సొంతం చేసుకున్నట్లు సోషల్ మీడియాలో తాజాగా ప్రకటించారు. "అతని ఫోర్ట్. అతని ఎదుగుదల. అతని విజయం... అంతా నా తారక్ అన్న ప్రేమ కోసం. దేవర కెవిఎన్ ప్రొడక్షన్స్ తో కలిసి దేవర చిత్రాన్ని కర్ణాటకలో డిస్ట్రిబ్యూట్ చేస్తున్నందుకు సంతోషంగా ఉంది." అని కార్తికేయ పోస్ట్ చేశారు.రాజమౌళి దర్శకత్వం వహించే సినిమాలకు ఎస్ఎస్ కార్తికేయ లైన్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తూ ఉంటారనే సంగతి తెలిసిందే. సమ్మర్ లో 'ప్రేమలు' సినిమాని తెలుగులో డబ్బింగ్ చేసి రిలీజ్ చెయ్యడం ద్వారా డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి అడుగుపెట్టాడు. అలానే రాజమౌళి సమర్పణలో షోయింగ్ బిజినెస్ అనే బ్యానర్ మీద 'ఆక్సిజన్' 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' చిత్రాలను నిర్మిస్తున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు 'దేవర-1' మూవీ డిస్ట్రిబ్యూషన్ లో భాగం అవుతుండటం విశేషం.ఇకపోతే 'దేవర' సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ హక్కులను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగ వంశీ దక్కించుకున్నారు. తారక్ అన్న నటిస్తున్న ఎపిక్ యాక్షన్ మూవీ పంపిణీలో భాగం అయినందుకు గర్వంగా ఉందని, ప్రపంచమంతటా దేవర పాలన కోసం సిద్ధంగా ఉండమని, ఈ సెప్టెంబర్ 27 నుండి భయానికి కొత్త ముఖం కనిపిస్తుందని నాగవంశీ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. ఎన్టీఆర్ కు అభిమాని అయిన నిర్మాత.. గతంలో ఆయనతో 'అరవింద సమేత వీర రాఘవ' సినిమాని నిర్మించారు.'దేవర' చిత్రంలో ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. జాన్వీ కపూర్, శృతి మరాఠే హీరోయిన్లుగా నటిస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తుండగా.. రమ్యకృష్ణ, చైత్ర రాయ్, షైన్ టామ్ చాకో, శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, కలైయరసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్ పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

# కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి

## నవీన్ పోలిశెట్టి తాజా వీడియో విడుదల



జాతిరత్నాలు ఫేమ్ హీరో నవీన్ పొలిశెట్టికి ఇటీవలే అమెరికాలో యాక్సిడెంట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆయన చేతికి,కాలికి ఫ్రాక్చర్ అయింది. తనకు జరిగిన ప్రమాదంపై, తాను ఉన్న పరిస్థితిపై తన ఫ్యాన్స్ కోసం ఇటీవలే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదం నుంచి..కోలుకునే ప్రక్రియ కాస్త నెమ్మదిగా సాగుతోందని నవీన్ పోలిశెట్టి వెల్లడించారు. తాజాగా నవీన్ పొలిశెట్టి అభిమానుల కోసం చేతికి కట్టుతో ఉన్న కొత్త వీడియోను షేర్ చేశాడు. 'లైఫ్ ఒక జిందగీ అయిపోయింది..త్వరలో కలుద్దాం జానే జిగర్స్' అంటూ క్యాప్షన్ తో ప్రస్తుత హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. 'సింగిల్ హ్యాండ్ గణెశ్' అంటూ వెంకటేశ్ చెప్పిన డైలాగు..'చెయ్యి చూశావా ఎంత రఫ్‌గా ఉందో' అని చిరంజీవి చెప్పిన డైలాగులను టీవీలో పెట్టుకొని తనను తానే ట్రోల్ చేసుకుంటూ నవ్వులు పూయించారు. అలాగే మరికొన్ని మీమ్స్ తో ఫ్యాన్స్ ను నవ్వించే ప్రయత్నం చేస్తూనే ప్రస్తుతం తాను పడే కష్టాన్ని చూపెట్టాడు. ఇక చివర్లో 'జీవితంలో వచ్చిన కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి. 'హాస్యమే మనకు ధైర్యాన్నిస్తుంది. మీ అందరినీ నవ్వించడం నాకెంతో ఇష్టం. పూర్తిగా కోలుకున్న తర్వాత బిగ్ స్క్రీన్‌పై మీ అందరినీ కలుస్తాను' అని వీడియోలో రాసుకొచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇటీవలే మిస్ శెట్టి మిస్టర్ పిలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నవీన్ డీసెంట్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తరువాత అనగనగా ఒకరాజు అనే సినిమా చేస్తున్నారు నవీన్. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో లేటెస్ట్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా కాకుండా మరో రెండు క్రేజీ సినిమాలను కూడా లైన్లో పెట్టాడు నవీన్ పోలిశెట్టి.

# కాందహాక్ విమాన హైజాక్.. నెట్‌ప్లిక్స్ వవెబ్ సీరిస్




1999లో జరిగిన కాందహార్ విమానం హైజాక్ ఘటన గుర్తుందా.. ఈ ఘటనపై తాజాగా నెట్‌ప్లిక్స్ వెబ్ సిరీస్ తెరకెక్కిస్తుంది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ హైజాక్ అయిన విషయం తెలిసిందే. 1999 డిసెంబర్ 24న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసీ814 నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ నుంచి లఖ్‌నవూకు వస్తుండగా సాయంత్రం 5 గంటలకు భారత గగనతలంలోకి ప్రవేశించగానే అందులోని హైజాకర్లు విమానాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ విమానాన్ని హైజాక్ చేస్తున్నామని చెప్పి అమృత్ సర్, లాహోర్, దుబాయిల మీదుగా అఎ÷-గానిస్థాన్‌లోని కాందహార్‌కు తరలించారు. ఇక ఈ విమానంలో 176 మంది ప్రయాణికులు, మరో 15 మంది సిబ్బంది ఉన్నారు.అయితే కాందహార్ ఘటన జరిగి 25 ఏండ్లు అవుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఘటనపై వెబ్ సిరీస్ తెరకెక్కిస్తుంది నెట్‌ప్లిక్స్. దీనికి సంబంధించిన టీజర్‌ను తాజాగా విడుదల చేసింది. ఇక ఈ వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో పాటు తమిళ నటుడు అరవింద్ స్వామి, పంకజ్ కపూర్, నసీరుద్దీన్ షా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఉత్కంఠగా సాగిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌ను ఆగష్టు 29న స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది.

# సూర్య కంగువతో పోటీపడలేరు : నిర్మాత




శివ దర్శకత్వంలో సూర్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'కంగువా' రెండు భాగాలుగా ఇది రానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్ర నిర్మాత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాపై అంచనాలను పెంచారు.అక్టోబర్ 10న ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇదే తేదీన మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ పోటీపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ మాట్లాడుతూ.. 'కంగువ' కంటెంట్ గురించి తెలియదు కాబట్టి.. దీని మొదటి భాగం వచ్చే తేదీకి మరికొన్ని సినిమాలు విడుదలయ్యే అవకాశం ఉంది. కానీ, 'కంగువ2'తో మాత్రం ఎవ్వరూ పోటీకి రాలేరు. ఈ విషయాన్ని నమ్మకంతో చెబుతున్నాను. సినిమా కంటెంట్ అంత బలమైనది' అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. గతంలోనూ నిర్మాత సినిమా ఫలితంపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రూ.1000 కోట్లు సాధించడమే లక్ష్యమన్నారు. సీక్వెల్‌కు కథ సిద్ధంగా ఉందన్నారు. పార్ట్ 1 విజయం ఆధారంగా సీక్వెల్ ఎ÷-లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు.

# కేరళ కోసం రష్మిక చాల పెద్ద విరాళం..



సినీ ప్రపంచంలో సూపర్ హిట్ కథానాయికగా పేరు పొందిన రష్మిక మందన్న ఇప్పుడు సామాజిక సేవలో కూడా తన ముద్ర వేసింది. వయనాడ్ ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న విపత్తు అందరినీ కలచివేసింది. ప్రాణాలు కోల్పోయిన ప్రజలు, భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్న వారి కుటుంబాలకు సహాయం చేయడానికి రష్మిక ముందుకొచ్చింది. కేరళలోని వయనాడ్ ప్రాంతంలో జరిగిన భూస్థలనం పీడితుల సహాయార్థం రష్మిక మందన్న రూ. 10 లక్షలు దానం చేసింది. తన దాతృత్వంతో మళ్లీ ఒకసారి అందరి మనసులను గెలుచుకుంది. కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి ఆమె ఈ సాయం అందజేసింది. ఈ విపత్కర పరిస్థితుల్లో కేరళ ప్రజలతో నిలబడాలని, వారి కోసం తనవంతు కృషి చేయాలని తాను భావిస్తోందని రష్మిక తెలిపారు.ఇప్పటికే పలు దక్షిణాది చిత్రసీమ నటీనటులు వయనాడ్ బాధితులకు సాయం చేయగా, ఇప్పుడు రష్మిక కూడా తనవంతు సాయాన్ని అందించడం ఎంతో ప్రశంసనీయమైనది. రష్మిక మందన్న మంచి మనిషిగా, నటిగా, సామాజిక కార్యకర్తగా కూడా నిలదొక్కుకుంటోంది. ఇకపోతే, తన కెరీర్‌లో ముందుకు సాగుతూ రష్మిక వరుసగా పలు ప్రాజెక్టులు పూర్తి చేస్తోంది. 'పుష్ప 2: ది రూల్', 'సికందర్', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి పాన్-ఇండియన్ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి. ఇప్పుడు సౌత్ సెంటిమెంట్‌ను దాటుకుంటూ పాన్-ఇండియన్ స్టార్‌గా రష్మిక ఎదుగుతోంది. ఆమె ప్రతిసారీ ప్రేక్షకులను తన అద్భుతమైన నటనతో అలరించడమే కాకుండా, తన సున్నిత మనసుతో అందరి గుండెల్లో చోటు సంపాదించుకుంటోంది. క్రమంలో, ఆమె చేసిన ఈ సాయం ప్రజలకు ఒక ఉత్తేజాన్నిచ్చింది. రష్మిక మందన్న సినిమాల్లోనే కాకుండా, సామాజిక బాధ్యతలో కూడా ముందున్నారని ఈ సంఘటన మరోసారి రుజువుచేసింది. ఈ సందర్భంగా, రష్మిక మందన్నను ఆదర్శంగా తీసుకుని మరిన్ని సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు కూడా విపత్తు సమయంలో ప్రజలకు సహాయంగా నిలబడాలని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక 'పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమవుతున్న రష్మిక శ్రీవల్లి గా మరో బిగ్ హిట్ అందుకోవాలని అనుకుంటోంది. మొదటి పార్ట్ లో కంటే సెకండ్ పార్ట్ లో ఆమె క్యారెక్టర్ మరింత బలంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది.